GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 248 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 07-03-2025 | పేజీలు : 3

## వివాహ వేడుకలలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

**టీమీడియా మార్చి 6, దేవరకద్ర:**



శంషాబాద్ లోని జీఎంఆర్ ఎరిన ఫంక్షన్ హాల్ లో జరిగిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కూతురు ప్రీతి రెడ్డి భరత్ చంద్ర రెడ్డి వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి రాష్ట్రంలోని ప్రముఖులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ,మాజీ మంత్రులు హరీష్ రావు నిరంజన్ రెడ్డి ,శ్రీనివాస్ గౌడ్ ,లక్ష్మారెడ్డి ,సత్యవతి రాథోడ్ , జగదీశ్వర్ రెడ్డి ,అజయ్ ,వేముల ప్రశాంత్ రెడ్డి ,మైముద్ అలీ ,తలసాని శ్రీనివాస్ యాదవ్,సబితా ఇంద్రారెడ్డి ఎంపీ డీకే అరుణ ,రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ,గుత్తా సుఖేందర్ రెడ్డి ,మధుసూదన చారి ఎమ్మెల్యే లు పల్లా రాజేశ్వర్ రెడ్డి , కృష్ణమోహన్ రెడ్డి , మేఘ రెడ్డి ,రాజేష్ , పర్ణిక రెడ్డి ,అనిరుద్ రెడ్డి , యెన్నం శ్రీనివాస్ రాజగోపాల్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి ,వివేక్ ,రాజేష్ మాజీ ఎమ్మెల్యే లు రాజేందర్ రెడ్డి , రామ్మోహన్ రెడ్డి ,మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజు ,హర్షవర్ధన్ రెడ్డి ,జైపాల్ యాదవ్ ,పట్నం నరేందర్,సీతమ్మ గారు కిషోర్ , అంజయ్య యాదవ్ ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత , నవీన్ గోరేటి వెంకన్న ,సుభాష్ రెడ్డి ,మాజీ ఎంపీ లు మన్నె శ్రీనివాస్ రెడ్డి ,సంతోష్ జితేందర్ రెడ్డి ,రాములు రాష్ట్ర స్థాయి మాజీ కార్పొరేషన్ చెర్మన్లు,బీఆర్ఎస్ నాయకులు,దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

## అధికారం లక్ష్యంగా... కదులుతున్న

# కమలదండు



## బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ టర్న్ కి ప్రణాళికలు

**టి మీడియా, మార్చి 6, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో కాషాయ జెండా రెపరపలాడింది. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో రెండు కైవసం చేసుకుని కమలనాథులు సత్తా చాటారు. శాసన మండలిలో బలం పెంచుకోవడంతోపాటు రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలను మార్చేసింది భారతీయ జనతా పార్టీ విజయం. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికలో రెట్టింపు ఓటింగ్ శాతంతో 8 ఎంపీ స్థానాలను బీజేపీ దక్కించుకుంది.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాషాయ పార్టీకి 8 ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారు. ఎంపీల్లో ఇద్దరు కేంద్రమంత్రులుగా సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలో ఇంతకు ముందు ఈ తరహాలో అటు పార్లమెంట్, ఇటు అసెంబ్లీలో బీజేపీ సంఖ్యాబలం లేదు. 2023 ఎన్నికల్లో అనుకున్న ఫలితాలు సాధించలేకపోయినా.. ఆ తర్వాతి పరిణామాలను ఒక్కొక్కటిగా తమకు అనుకూలంగా మలుచుకుంటూ కమలదండు కదులుతోంది.పార్లమెంటు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ప్రతి అంశాన్ని అధికారపక్షంతో పోటీపడి తామే ఫ్రేమ్లో ఉండేలా బీజేపీ వ్యూహాలను రచిస్తోంది. మూసీ ప్రక్షాళన ఇష్యు, గత బీఆర్ఎస్ పాలన అవినీతిపై చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీపై విమర్శలు, ఆరు గ్యారంటీ ల అమలుపై పోరాటం, రైతు సమస్యలపై ధర్నాలతో రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో తమ బలాన్ని పటిష్టం చేసుకుంటుంది. గత పదేళ్ల కేసీఆర్ పాలన ను ప్రజలు తిరస్కరిస్తే.. రేవంత్ పాలనపై 14 నెలలోనే అంత వ్యతిరేకత వచ్చిందని కాషాయ నేతలు జనంలోకి బలంగా తీసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. దాన్ని రుజువు చేయడానికి ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మూడింట రెండు స్థానాల్లో విజయబావుటా ఎగురవేసింది. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి వెళ్లి ప్రచారం చేసిన కాంగ్రెస్ ఓటమికి ప్రభుత్వ వ్యతిరేకత, బీజేపి పట్ల పెరుగుతున్న ఆదరణకు నిదర్శనం అని కేంద్రమంత్రి, బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ కిషన్ రెడ్డి అన్నారు .రాష్ట్రంలో రానున్న స్థానిక ఎన్నికలలో సత్తా చాటేందుకు ఈ విజయం బీజేపీకి చాలా పెద్ద అడ్వాంటేజ్ కానుందంటున్నారు కమలనాథులు. అధికార కాంగ్రెస్ పార్టీకి తామే ప్రత్యామ్నాయం అని బీజేపీ నేతలు పెద్దలు సభలో సంఖ్య బలం పెంచుకుని నిరూపించారు. మరో వైపు బీఆర్ఎస్‌ను కోలుకోకుండా చేసి, ఆ గ్యాప్‌లో బీజేపీ ఫిట్ అవ్వాలని చూస్తోంది. బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ అంతా కమలం వైపు టర్న్ అవడానికి ఇదొక చక్కటి అవకాశంగా భావిస్తోంది. బీఆర్ఎస్ చెబుతున్నట్లు పార్టీ మారిన ఎమ్మెల్యేల స్థానాల్లో ఉప ఎన్నికలు వచ్చినా అవి బీజేపీకే కలిసొచ్చే ఛాన్స్ ఉందని చర్చ నడుస్తోంది.డబుల్ ఇంజిన్ సర్కార్ దిశగా తెలంగాణ ప్రజలను మైండ్ సెట్ చేయడంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సక్సెస్ అవుతున్నారు. ఉమ్మడి ఏడు జిల్లాల్లో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు గెలిచింది భారతీయ జనతా పార్టీ. ఉత్తర తెలంగాణలో పూర్తిగా తమ పట్టును నిలుపుకుంది. అదే ఊపుతో రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన మెజారిటీ అవకాశం తమకే ఉంటుందని కాషాయ నేతలు భావిస్తున్నారు. సామాజిక వర్గాల వారీగా కూడా పార్టీని బలోపేతం చేసేలా అగ్రనేతలు ఫోకస్ చేశారు. మంద కృష్ణ మాదిగ ద్వారా ఎస్సీ లకి చేరువైతే.. ఆర్ కృష్ణయ్య కి రాజ్యసభ ఇచ్చి బిసి వర్గాలను ప్రభావితం చేసేలా ప్రణాళికలు వేశారు.మరోవైపు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలతో రాష్ట్రంలో అధికార కాంగ్రెస్‌ను అష్ట దిగ్బంధం చేయడమే లక్ష్యంగా కాషాయ నేతలు పని చేస్తున్నారు. శాసన సభలో 8 మంది ఎమ్మెల్యేలు, శాసన మండలిలో ముగ్గురు ఎమ్మెల్సీలతో బీజేపీ వాయిస్ మరింత పెరగనుంది. దీంతో బలంగా ప్రజల్లోకి వెళ్ళడానికి అవకాశం దక్కినట్లు అయింది. అటు కేంద్రంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తోపాటు మరో ఆరుగురు ఎంపీలు, లక్ష్మణ్, ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యులతో పార్లమెంట్ తెలంగాణ బీజేపీ ప్రాతినిధ్యం కొనసాగనుంది. ఇక రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటితే.. నెక్స్ట్ స్టాప్ అసెంబ్లీ ఎన్నికలే అని, అక్కడ విజయఢంకా మోగించి అధికార పగ్గాలు చేపట్టాలని కాషాయ దండు భావిస్తోంది.

## ఎమ్మెల్సీ వచ్చేలా చూడు రేవంత్

### జానారెడ్డి సూచన

**టి మీడియా, మార్చి 6 హైదరాబాద్ బ్యూరో :**



కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. స్వయాన సీఎం రేవంత్ రెడ్డే జూబ్లీహిల్స్‌లోని జానారెడ్డి ఇంటికి వెళ్లారు. అరగంటకు పైగా జానారెడ్డితో జరిగిన భేటీలో సీఎం రేవంత్ రెడ్డి తాజా రాజకీయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఫలితాలు, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, కులగణన, ఎస్సీ వర్గీకరణ, స్వపక్షంతో పాటు విపక్షం నేతల విమర్శలు తదితర అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం. పీసీసీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు సైతం రేవంత్ రెడ్డి తరచూ జానారెడ్డి నివాసానికి వెళ్లడం జరిగేది. నల్గొండ డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్‌ను ఎమ్మెల్సీని చేయాలని సీఎంకు సూచించారని సమాచారం. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం మరోసారి దిల్లీ వెళ్లనున్నారు. ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజులు పాటు అక్కడే ఉండే అవకాశం ఉందని పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై కొన సాగుతున్న కసరత్తులో భాగంగా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ముఖ్యమంత్రితో కూడిన కోర్ కమిటీ నివేదించిన జాబితాను ఏఐసీసీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం తీసుకుంటుంది. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలలో నాలుగు కాంగ్రెస్ పార్టీకి దక్కనున్నాయి. ఆ నాలుగింటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలబెడుతుందా లేదా అందులో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి ఇస్తుందా అన్నది ఏఐసీసీ పెద్దలు తేల్చాల్సి ఉంది. వీటన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నెల 7, 8 తేదీల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎంపిక తుది రూపానికి వచ్చే అవకాశం ఉందని పీసీసీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## దగ్గుబాటి సాహసం చేశారు

### సీఎం చంద్రబాబు

### ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ

**టి మీడియా, మార్చి 6, విశాఖ :**




మాజీమంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ సభ విశాఖలోని గీతం విశ్వవిద్యాలయంలో వైభవంగా జరిగింది. కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, ఎంపీ పురందేశ్వరి తదితరులు హాజరయ్యారు. పుస్తకావిష్కరణకు ముందు వేదికపై సీఎం చంద్రబాబును వెంకటేశ్వరరావు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.ఆది నుంచి అంతం వరకు అన్నీ రచించా: ప్రపంచ చరిత్ర రాసేందుకు అనేక విషయాలు తెలుసుకోవాల్సి వచ్చిందని దగ్గుబాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రపంచ నేతలు, తత్వవేత్తల గురించి పూర్తిగా అధ్యయనం చేసినట్లు వివరించారు. అందులో జీవి పరిణామ క్రమం, మనిషి పుట్టుక, రాతియుగం, ప్రాచీన సంస్కృతి, ఈజిప్టు, మెసపటోమియా, సింధు నాగరికత, పురాతన గ్రీస్, రోమ్ నాగరికత అంశాలు పుస్తకంలో పొందుపరిచినట్లు ఆయన తెలిపారు. పుస్తకం ఎలా రాశావని చాలామంది తనను అడిగారని చెప్పారు. ఈ పుస్తక రచనకు ముందు చాలా కృషి జరిగిందని తెలిపారు. తాను చరిత్ర తెలియకుండా పుస్తకం ఎలా రాయాలని ఆలోచించానని ఈ క్రమంలో పుస్తకాలు ఎక్కడ దొరికినా కొనేవాడిని అని అన్నారు.భారత చరిత్రను కూడా రాయాలి: తెలుగులో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రాబోయే తరాలకు జ్ఞానం, విజ్ఞానం అందించాలని మన పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారని ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని కొనియాడారు. భారత చరిత్రను కూడా రాయాలని ఈ సందర్భంగా దగ్గుబాటి వెంకటేశ్వరరావును వెంకయ్య కోరారు.

**ఎవరూ చేయని సాహసాన్ని చేశారు.**

ఎన్ని కష్టాలున్నా సంతోషంగా కనపడే వ్యక్తి వెంకటేశ్వరరావు అని సీఎం చంద్రబాబు కొనియాడారు. ప్రపంచ తత్వం, నాయకత్వంపై అధ్యయనం చేసి పుస్తకాలు రాశారని అన్నారు. వెంకటేశ్వరరావు నా తోడల్లుడని ఎన్టీఆర్ వద్ద ఇద్దరం అన్నీ నేర్చుకున్నామని తెలిపారు. ఆయన పుస్తకం రాస్తారని నేనెప్పుడూ అనుకోలేదని అన్నారు. అసలు రచయిత కానటువంటి వెంకటేశ్వరరావు ఎవరూ చేయని సాహసాన్ని చేశారని కొనియాడారు. ప్రపంచ చరిత్రలో ఆది నుంచి ఇప్పటి వరకు మొత్తం వివరాలను పుస్తకంలో పొందుపరిచారని వివరించారు. వెంకటేశ్వరరావు ఎన్ని కష్టాలున్నా సంతోషంగా కనిపిస్తారని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి చొరవను అందరం చూశామని రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు అది ఉపయోగపడిందని సీఎం చంద్రబాబు అన్నారు.

**విజయ గాధలన్నీ ఒకచోట చేర్చి పుస్తకం**

భారత దేశ చరిత్రలో విజయాలు సాధించిన ఎందరి గురించో మనం విన్నామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అలాంటి విజయ గాథలను ఒకచోట చేర్చి వెంకటేశ్వరరావు పుస్తకం రాశారన్నారు. ఒక పుస్తకం రాయాలంటే ఎన్నో విషయాలను అధ్యయం చేశాకే సాధ్యమవుతుందని చెప్పారు. ఇంకా మరింత అధ్యయనం చేసి ట్రంప్ పాలన సహా అన్ని విషయాలు రాయాలని వెంకటేశ్వరరావును కోరారు.రాజకీయ ప్రస్థానంలో మచ్చలేని నాయకుడు: రాజకీయ ప్రస్థానంలో వెంకయ్యనాయుడు ఎన్నో ఆటుపోట్లను అధిగమిస్తూ వచ్చారని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. కేంద్ర ఆర్థికమంత్రిగా నిర్మల ఒక రికార్డును సృష్టించి 8 పర్యాయాలు బడ్జెట్ ప్రవేశపెట్టారని కొనియాడారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. 35 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో మచ్చలేని నాయకుడిగా వెంకటేశ్వరరావు నిలిచారని చెప్పారు. 2004లో మొదటిసారి తాను పార్లమెంటులో అడుగుపెట్టినప్పుడు నాకు ఎదురైన అనుభవాలు గుర్తుకొచ్చాయని ఎంపీ పురందేశ్వరి అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కు కేబినెట్ ఆమోదం

### -పలు నిర్ణయాలకు ఆమోదముద్ర



**టి మీడియా, మార్చి 6, హైదరాబాద్ బ్యూరో :** ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. న్యాయ పరమైన చిక్కులు లేకుండా ముసాయిదా బిల్లుకు తుదిమెరుగులు దిద్దాలని సమావేశంలో ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకోసం న్యాయనిపుణుల సలహాలు తీసుకొని తుది మెరుగులు దిద్దాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.ఫ్యూచర్ సిటీ బోర్డుకు సైతం మంత్రిమండలి ఆమోదం తెలిపింది.సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటిలో పలు నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు న్యాయ పరమైన చిక్కులు లేకుండా న్యాయ నిపుణుల సలహాలతో బిల్లు ముసాయిదాకు తుది మెరుగులు దిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ అధికారులను ఆదేశించారు.కొత్తగా 10,950 విలేజ్ లెవల్ ఆఫీసర్ పోస్టులు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలకు 217 పోస్టులు మంజూరు చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది. 10 జిల్లా కోర్టులకు 55 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది..క్యాబినెట్ లో అసెంబ్లీ సమావేశాలపై చర్చ జరిగింది. త్వరలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశ తేదీల ఖరారు అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.మార్చి 12 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఈ రోజు సమావేశమైన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు మార్చి 27వ తేదీ వరకూ కొనసాగనున్నాయి. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన కేబినెట్ భేటీ సుదీర్ఘంగా కొనసాగుతోంది. ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.మేడ్చల్ జిల్లాలోని మూడుచింతలపల్లి, ఎల్లంపేట్, అలియాబాద్ మండలాలను మున్సిపాలిటీలలో విలీన చేయాలని నిర్ణయించారు.. దీంతో పట్టణ జిల్లాగా మేడ్చల్ మారుతుంది. సెర్ఫ్, మెప్మా విలీనంకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.ములుగుతో పాటు మరికొన్ని గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలుగా మారిన నేపథ్యంలో.. గ్రామ పంచాయతీల జాబితా నుంచి ఆ గ్రామాలను తొలగిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది.ఫ్యూచర్ సిటీ బోర్డుకు,నదీ జలాల అంశంపై ప్రత్యేక కమిటీ వేయాలని నిర్ణయం.ఉగాది నుంచి 'భూ భారతి' అమలు ,10,950 విలేజ్ లెవెల్ ఆఫీసర్స్ పోస్టుల మంజూరు, కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 217 పోస్టులు మంజూరు చేస్తూ నిర్ణయం,10 జిల్లా కోర్టులకు 55 పోస్టుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఆమోదం తెలిపింది.

**బిలియనీర్లలో భారత్‌కు మూడో స్థానం** 3లో..

**కేసీఆర్ ఎదురుచూపులు** 3లో..
**నియోజకవర్గ ఇంచార్జ్‌లపై రాని స్పష్టత**

# శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్

- **అన్నప్రసాదంలో రోజూ వడ ప్రసాదం**

**టి మీడియా, మార్చి 6,తిరుమల:**



తిరుపతి దేవస్థానం (టీటీడీ) శ్రీ వేంకటేశ్వర స్వామివారి అన్నప్రసాదంలో మసాలా వడలను చేర్చింది. ఉల్లిపాయలు, వెల్లుల్లి లేకుండా తయారు చేయబడిన ఈ వడలు, తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు నేటి నుంచి అందించనున్నారు. ట్రయల్ రన్ తర్వాత భక్తుల నుంచి సానుకూల స్పందన లభించడంతో ఈ కొత్త వంటకం ప్రవేశపెట్టబడింది. దీంతో భక్తులకు మరింత రుచికరమైన అన్నప్రసాదాన్ని టీటీడీ అందిస్తుంది.

తిరుమలలో కొలువైన కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి అంటే అందరికీ ఇష్టమే. తెలుగువారు మాత్రమే కాదు దేశ విదేశాల నుంచి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటారు. నిత్యకళ్యాణం పచ్చ తోరణంగా ఉండే తిరుమలపై ఎప్పుడు రద్దీ నెలకొంటుంది. అదే పండగలు, పర్వదినాల సమయంలో అయితే ఈ రద్దీ మరింత అధికంగా ఉంటుంది. స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఆకలి అన్న మాట గుర్తు లేకుండా టీటీడీ సకల సదుపాయాలు ఏర్పాటు చేస్తూనే ఉంది. శ్రీవారి భక్తులు క్యూలో నిల్చుకున్నప్పుడు ఆహారం, పానీయాలు అందించడం మాత్రమే కాదు.. నిత్య అన్నవితరణ చేస్తుంది. శ్రీవారి భక్తులు భక్తితో ఎంతో ఇష్టంగా స్వీకరించే స్వామివారి అన్నప్రసాదం గురించి ఎంత చెప్పినా తక్కువే. తిరుమలలో కొలువైన కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి అంటే అందరికీ ఇష్టమే. తెలుగువారు మాత్రమే కాదు దేశ విదేశాల నుంచి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటారు. నిత్యకళ్యాణం పచ్చ తోరణంగా ఉండే తిరుమలపై ఎప్పుడు రద్దీ నెలకొంటుంది. అదే పండగలు, పర్వదినాల సమయంలో అయితే ఈ రద్దీ మరింత అధికంగా ఉంటుంది. స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఆకలి అన్న మాట గుర్తు లేకుండా టీటీడీ సకల సదుపాయాలు ఏర్పాటు చేస్తూనే ఉంది. శ్రీవారి భక్తులు క్యూలో నిల్చుకున్నప్పుడు ఆహారం, పానీయాలు అందించడం మాత్రమే కాదు.. నిత్య అన్నవితరణ చేస్తుంది. శ్రీవారి భక్తులు భక్తితో ఎంతో ఇష్టంగా స్వీకరించే స్వామివారి అన్నప్రసాదం గురించి ఎంత చెప్పినా తక్కువే. భక్తులకు శ్రీవారి దర్శనం ఎంత ఇష్టమో.. స్వామివారి ప్రసాదం లడ్డు అన్నా అంత ఇష్టమే. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు ఆకలి అన్న మాట తలెత్తకుండా కొండ మీద ప్రత్యేక కౌంటర్స్ లో ఆహారం అందించమే కాదు.. తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో భక్తులకు మూడు పూటలా స్వామివారి ప్రసాదాన్ని అందిస్తారు. భక్తులు ఉదయం టిఫిన్ మాత్రమే కాదు మధ్యాహ్నం, సాయత్రం కడుపారా అన్న ప్రసాదం స్వీకరించవచ్చు. అయితే ఇప్పుడు ఈ అన్న ప్రసాదంలో ఇప్పుడు భక్తుల కోసం మసాలా వడ కూడా చేరింది. భక్తులకు శ్రీవారి దర్శనం ఎంత ఇష్టమో.. స్వామివారి ప్రసాదం లడ్డు అన్నా అంత ఇష్టమే. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు ఆకలి అన్న మాట తలెత్తకుండా కొండ మీద ప్రత్యేక కౌంటర్స్ లో ఆహారం అందించమే కాదు.. తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో భక్తులకు మూడు పూటలా స్వామివారి ప్రసాదాన్ని అందిస్తారు. భక్తులు ఉదయం టిఫిన్ మాత్రమే కాదు మధ్యాహ్నం, సాయత్రం కడుపారా అన్న ప్రసాదం స్వీకరించవచ్చు. అయితే ఇప్పుడు ఈ అన్న ప్రసాదంలో ఇప్పుడు భక్తుల కోసం మసాలా వడ కూడా చేరింది.తాజాగా తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పిడమే కాదు ఈ రోజుని పూర్తి స్థాయిలోకి అమల్లోకి తీసుకొచ్చింది. శ్రీవారి అన్నప్రసాదంలోకి కొత్తగా మరో వంటకం వచ్చి చేరింది. తాజాగా తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పిడమే కాదు ఈ రోజుని పూర్తి స్థాయిలోకి అమల్లోకి తీసుకొచ్చింది. శ్రీవారి అన్నప్రసాదంలోకి కొత్తగా మరో వంటకం వచ్చి చేరింది.తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు శ్రీవారి భక్తులకు మసాలా వడల వడ్డింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా ఆయనే ఆకుల్లో ఈ వడలను వడ్డించారు.

తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు శ్రీవారి భక్తులకు మసాలా వడల వడ్డింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా ఆయనే ఆకుల్లో ఈ వడలను వడ్డించారు.భక్తులకు పంపిణీ చేసే వడ తయారీలో శెనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు, కొత్తిమీర, పొదీన, సోంపును ఉపయోగించనున్నారు. అన్న ప్రసాద కేంద్రంలో ఇకపై

మిగతా 3లో..

# గోదావరి లంకల్లో అసాంఘిక కార్యకలాపాలు

- జూదం, కోడిపందేల నిర్వహణ
- నాటుసారా తయారీకి అడ్డా





**టి మీడియా, మార్చి 6, రాజమహేంద్రవరం :**
చుట్టూ నీళ్లు, మధ్యలో ఇసుక తిన్నెలతో గోదావరి లంకలు ఆకర్షణీయంగా ఉంటాయి. అయితే పర్యాటకంగా అభివృద్ధి చేయకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. పోలీసు పర్యవేక్షణ లేక, జూదం, కోడిపందేలకు అడ్డా అవుతున్నాయి. రాజమహేంద్రవరం గోదావరి ఒడ్డు నుంచి చూస్తే కనుచూపు మేరలో లంకలు కనిపిస్తుంటాయి. చుట్టూ గోదావరి నీరు, మధ్యలో ఇసుక పాయలతో చూడముచ్చటగా ఉంటాయి. ఐతే ఈ లంకలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయాయి. నిత్యం కోడిపందేలు, జూదం నిర్వహిస్తున్నారు. మద్యం అమ్మకాల సంగతి సరేసరి. ఎలాంటి అనుమతులు లేకుండా నాటుపడవల్లో లంకల్లోకి చేరుతున్న జనం, జూదక్రీడల్లో మునిగి తేలుతున్నారు. అలాగే రాత్రీ, పగలు తేడా లేకుండా ఇక్కడ నాటుసారా తయారీ జరుగుతోంది. దీని వెనక పెద్ద మాఫియానే పనిచేస్తోంది. వైఎస్సార్సీపీ హయాంలో ఈ లంకల్లో రేవుపార్టీలు సైతం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీసులు అడపాదడపా దాడులు చేస్తున్నా పూర్తిగా అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. గోదావరి లంకలు పొదలతో నిండి ఉండటం వల్ల, లోపల ఏం జరిగినా బయట ప్రపంచానికి తెలియదు. ఇదే అదునుగా కొందరు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. సోమవారం రాజమహేంద్రవరం, కొవ్వూరు నుంచి సుమారు 50 మంది నాటుపడవల్లో లంకల్లోకి చేరుకుని కోడిపందేలు, పేకాటలో పాల్గొన్నారు. మద్యం మత్తులో తిరిగి వస్తుండగా బోటులోకి నీరు చేరి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు చనిపోయారు. ఈ వ్యవహారంతో లంకల్లో చట్ట విరుద్ధ కార్యకలాపాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. పుష్కర ఘాట్ సమీపంలో బోటు బోల్తాపడి ఇద్దరు చనిపోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. లంకలపై నిఘా పెంచి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల జరిగిన ప్రమాదం తరువాత పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. లంకల్లో నిఘా పెట్టాము. బోట్లపై కూడా నిఘా ఉంచాము. చేపలు పట్టడానికి కూకుండా వేరే వాటికి బోట్లను అనుమతించేది లేదు. అదే విధంగా మత్స్యకారులతో సమావేశం ఏర్పాటు చేశాము. అనుమతులు లేకుండా ఎవరినీ కూడా లంకలకు బోట్లలో తీసుకెళ్లకూడదు. అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని రమేష్ బాబు, సెంట్రల్ డీఎస్పీ, రాజమహేంద్రవరంఅన్నారు.

# పెళ్లికి నిరాకరించిన పెద్దలు

- ప్రాణాలు తీసుకున్న ప్రేమజంట



**టి మీడియా, మార్చి 6,కరీంనగర్:**
ఇద్దరు ఒకరినొకరు ఇష్టపడ్డారు. జీవితాంతం కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉండాలని నిర్ణయించుకున్నారు. పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకొని ఒక్కటవ్వాలి అనుకున్నారు. ఈ విషయాన్ని పెద్దల దగ్గరకు తీసుకెళ్లగా, వారు పెళ్లికి నిరాకరించారు. పెళ్లి వద్దని ఖరాఖండిగా చెప్పేశారు. దీంతో వారు అనుకున్న జీవితం జీవించలేమని తెలిసి, వారి స్థానంలో ఇంకొకరిని ఊహించుకోలేక ఎలాగో కలిసి ఉండలేమనుకుని కలిసి ఊరేసుకున్నారు ఆ ప్రేమికులు. ఈ ఘటన కరీంనగర్ జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా భూపాలపట్నంనకు చెందిన అరుణ్ (24), అలేఖ్య (21) గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. అరుణ్ నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. పెళ్లి చేసుకుంటామని పెద్దల దగ్గరకు వెళ్లగా ఒప్పుకోలేదు. దీంతో కలిసి ఉండలేమని భావించిన ఇద్దరు, ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. గురువారం ఉదయం వావిలాలపల్లిలో తన మిత్రుడు కిరాయికి ఉంటున్న ఇంట్లో వీరిద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కాలు విరిగినా సడలని పట్టుదల

- ఆస్పత్రి బెడ్‌పై పడుకునే పబ్లిక్ పరీక్షలుకు



**టి మీడియా, మార్చి 6,మధురై:**
రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ పాఠశాల విద్యార్థి స్ట్రెచర్‌పై పడుకుని పరీక్ష రాసి అందరి ప్రశంసలను అందుకున్నాడు. ఈ సంఘటన తమిళనాడులోని మదురైలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. మధురై జిల్లాలోని నెడుంగుళం గ్రామానికి చెందిన దినేష్ అనే విద్యార్థి మధుర జూనియర్ కాలేజీలో 11వ తరగతి చదువుతున్నాడు. అయితే కొన్ని నెలల క్రితం దినేష్ స్కూల్‌కు వెళ్లేందుకు విరాధనూర్ సమీపంలో స్కూల్ బస్సు కోసం వేచి ఉన్నాడు. సరిగ్గా అదే సమయంలో అటుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఒకటి ఆ విద్యార్థిని ఢీకొట్టింది. ఈ సంఘటనలో దినేష్ తీవ్రంగా గాయపడ్డాడు, దినేష్ కాలు, తుంటికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అప్పటి నుంచి ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో పబ్లిక్ పరీక్షలు సమీపిస్తుండటంతో ఆస్పత్రిలోనే కష్టపడి చదువుతున్నాడు. కాలు విరిగిపోవడం వల్ల లేచి నడవలేని సరిస్థితి. ఈ క్రమంలో 11వ తరగతి పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమవుతుండగా.. దినేష్ తీవ్రంగా గాయపడినప్పటికీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బెడ్‌పైనే పరీక్షలు రాసేందుకు.. ఆ విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, పాఠశాల యాజమాన్యం స్క్రైబ్ సహాయంతో పరీక్ష రాయడానికి అనుమతించింది. దీంతో మార్చి 5న స్ట్రెచర్‌పై పడుకునే తొలిరోజు తమిళ లాంగ్వేజ్ పరీక్ష రాశాడు. పడుకుని తాను చదివిన అంశాలు చెబుతుంటే.. బెడ్ పక్కనే ఉన్న టేబుల్ వద్ద కూర్చుని స్క్రైబ్ పరీక్ష రాసింది. ఆ విషయం వైరల్ కావడంతో దినేష్ చదువుతున్న పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని ప్రశంసించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన విద్యార్థి దినేష్ చిన్న వయసులోనే తండ్రి చనిపోయాడు. తల్లి కూలీ పనులు చేస్తూ కొడుకును చదివిస్తుంది. కొడుకును ఉన్నత చదువులు చదివించి, మంచి స్థాయిలో ఉండాలని కలలు కనింది. తల్లి కలను నెరవేర్చడానికి కాలు విరిగినప్పటికీ దినేష్ ఇంటర్ పబ్లిక్ పరీక్షలు రాసి అందరినీ అబ్బురపరిచాడు. కాగా తమిళనాడులో ఇది పరీక్షల సీజన్. మార్చి ఆరంభం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా 10, 11, 12 తరగతులకు పబ్లిక్ పరీక్షలు పరీక్షలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. 12వ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 3న ప్రారంభమయ్యాయి. ఇక మార్చి 5వ తేదీ నుంచి 11వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైనాయి. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 8,18,369 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వీరితోపాటు 4 వేల మంది గతంలో ఫెయిల్ అయిన విద్యార్థులు, 137 మంది జైలు ఖైదీలు పరీక్షలు రాస్తున్నారు. ఇంటర్ పరీక్షలు మార్చి 27 వరకు జరుగుతాయి.



# చలో విజయవాడ

- ఆశావర్కర్ల భారీ ధర్నా

**టి మీడియా, మార్చి 6, విజయవాడ :**
కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ %౹% రాష్ట్రవ్యాప్తంగా నేడు ఆశావర్కర్లు 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం ఉదయం విజయవాడలోని ధర్నా చౌక వద్ద మండుటెండలో ఆశావర్కర్లంతా ధర్నా నిర్వహించారు. 42,518 మంది ఆశావర్కర్లు, 2300 మంది కమ్యూనిటీ హెల్త్ వర్లర్లు ఈ ధర్నాలో పాల్గంటున్నారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుండి ఆశావర్కర్లు ధర్నా చౌక వద్దకు చేరుకుంటున్నారు. ధర్నాచౌకకు ఇప్పటివరకూ 1600 మంది ఆశా వర్కర్లు చేరుకున్నారు. అటు ఆశావర్కర్ల కదలికలను డ్రోన్లు, ఇంటిలిజెన్స్ టీంల ద్వారా పోలీసులు పరిశీలిస్తున్నారు. మరోవైపు పోలీసులు భారీగా మోహరించారు. ఆర్మడ్ రిజర్వ్, సివిల్, ర్యాపిడ్ యాక్షన్ టీం లను పోలీసులు సిద్ధం చేశారు. ఏడీసీపీ, ఏఎస్పీ, ముగ్గురు డిఎస్పీలు, నలుగురు సీఐలు, ఇతర సిబ్బంది మొత్తం 100 మందితో భద్రత ఏర్పాటు చేశారు.




## మాజీమంత్రి మల్లారెడ్డి స్టిక్కర్ కారు బీభత్సం

**టి మీడియా, మార్చి 6,మేడ్చల్:**
మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి రహదారిపై కారు అతివేగంతో బీభత్సం సృష్టించింది. ఆ కారుపై మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్టిక్కర్ ఉండటం ఆసక్తిగా మారింది. ప్రగతినగర్ వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల రోడ్డులో ఫుట్ పాత్ పై ఉన్న దుకాణాలను కారు ఢీకొట్టుకుంటూ వెళ్లింది. చివరికి చెరుకు రసం స్టాల్ ను ఢీకొట్టి ఆగిపోయింది కారు. ఈ ప్రమాదంలో షుగర్ కేన్ స్టాల్ పూర్తిగా ధ్వంసం అయింది. ఓ వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. చెరుకు రసం బండి చిరు వ్యాపారీ పాపయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ప్రాథమిక దర్యాప్తు లో ఎంఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిగా గుర్తించారు. స్టూడెంట్ సుమారు 100 కి.మీ స్పీడ్ తో రాష్ డ్రైవింగ్ చేస్తూ ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. అయితే ప్రమాదానికి గురైన కారుపై మాజీ మంత్రి మల్లారెడ్డి స్టిక్కర్ ఉండడం ఆసక్తిగా మారింది. కారు స్టిక్కర్‌పై ఎమ్మెల్యే స్టిక్కర్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. స్టిక్కర్ ఒరిజినలా? మాజీమంత్రి మల్లారెడ్డికి కారుకు ఏం సంబంధం? లేక అది ఫేక్ స్టిక్కరా అని తేల్చే పనిలో పడ్డారు పోలీసులు. ఈ ఒక్క కారుకే స్టిక్కర్ ఉందా లేక ఇతర కార్లకు కూడా వేసుకుని తీరుగుతున్నారా అని పోలీసులు ఎంక్వైరీ చేస్తున్నారు.

# పోలీస్ కస్టడీలో నటి రన్యా రావు

- బెయిల్‌పై ఉత్కంఠ



**టీ మీడియా, మార్చి 6,బెంగళూరు :**
గోల్డ్ స్మగ్లింగ్ కేసులో బెంగళూరు ఎయిర్‌పోర్టులో కన్నడ నటి రన్యా రావు అరెస్టు అయిన సంగతి తెలిసిందే. సోమవారం రాత్రి దుబాయ్ నుంచి వచ్చిన ఆమె రూ.12 కోట్ల విలువైన 14.8 కిలోల బంగారంతో పట్టుబడింది. ఈ కేసులో కస్టడీలో ఉన్న నటి రన్యారావు ఫస్ట్ ఫొటో పోలీసులు విడుదల చేశారు. నటి రన్యా రావు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేయగా, ఆర్థిక నేరాల కోర్టు ఆమె బెయిల్ పిటిషన్‌పై తీర్పును శుక్రవారానికి రిజర్వ్ చేసింది. విచారణ సందర్భంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ తరపు న్యాయవాది.. ఎయిర్‌పోర్ట్ ప్రోటోకాల్‌లను నటి ఎలా ఉల్లంఘించిందో, స్మగ్లింగ్ ఆపరేషన్ ఎలా నిర్వహించబడిందో దర్యాప్తు చేయడానికి కస్టడీ అవసరమని కోర్టులో కోరారు. అంతేకాకుండా ఈ ఏడాది ప్రారంభం నుంచి నటి రన్యా రావు ఏకంగా 27 సార్లు దుబాయ్‌కు ప్రయాణించినట్లు పేర్కొన్నాఉ. గోల్డ్ స్మగ్లింగ్ కార్యకలాపాల్లో ఆమె ప్రమేయం ఉందా? గతంలో కూడా బంగారం స్మగ్లింగ్ చేసిందా? వంటి పలు తీవ్రమైన అనుమానాలు లేవనెత్తారు. అయితే డీఆర్ఐ ఇప్పటికే ఆమెను విచారించిందని, ఇకపై ప్రశ్నించాల్సిన అవసరం లేదని రన్యా రావు తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. అందుకే ఆమెను జ్యుడీషియల్ కస్టడీకి పంపినట్లు పేర్కొన్నారు. ఒకసారి బెయిల్ కోసం దాఖలు చేసిన తర్వాత మళ్ళీ కస్టడీలోకి తీసుకోవడాన్ని నటి తరపు న్యాయవాది తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ చర్యను ప్రశ్నార్థకంగా పేర్కొన్నారు. ఆమె ల్యాప్‌టాప్ ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారని, దర్యాప్తుదారులకు కీలకమైన డిజిటల్ ఆధారాలు అందుబాటులో ఉన్నాయని సూచిస్తూ డిఫెన్స్ కూడా ఎత్తి చూపారు. ఈ కేసు రోజురోజుకూ ముదురుతున్నందున శుక్రవారం కోర్టు బెయిల్ పిటిషన్‌పై తీర్పును వెలువరించే అవకాశం ఉంది.



## వివాహ వేడుకలో పాల్గొన్న దుద్దిల శ్రీను బాబు

**టీ మీడియా మార్చి 6 ముత్తారం :**
పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల%శీ% మైదాబండ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ ముత్తారం మండల మాజీ అధ్యక్షులు బియ్యని శివకుమార్ దేవికి కుమార్తె మధుప్రియ సంతోష్ వివాహానికి హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఐటీ పరిశ్రమ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు సోదరులు యువ నాయకులు శ్రీనుబాబు వారి వెంట మాజీ జెడ్పిటిసి చెప్పురి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ గాదం శీను కోళ్ల విజయ్ అల్లాడి యాదగిరిరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## గోడపత్రికలు విడుదల చేసిన కలెక్టర్ ఆదర్శ సురభి

**టీ మీడియా, మార్చి 6, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర శాఖ ఆదేశానుసారము మహిళా దినోత్సవమును తెలియజేసే గోడపత్రికను ఆదర్శ సురభి జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8వ తేదీన నిర్వహించడం మహిళలను గౌరవించుకోవడం మన సాంప్రదాయం మహిళల పట్ల మనమందరం కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరచి వారి సమస్యలను తీర్చడానికి మనమంతా ముందు ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వరప్రసాదరావు, ఎం సురేష్, ఉపాధ్యక్షులు ప్రభాకర్, మహిళా ఉపాధ్యక్షురాలు శ్వేతా రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఎస్ చంద్రశేఖర్, జిల్లా పరీక్షల విభాగం అధిపతి గణేష్ కుమార్, డి ఆర్ డి ఏ అధికారిణి శ్రీమతి ఉమాదేవి, తహసిల్దార్ శ్రీమతి లక్ష్మి, మండల అభివృద్ధి అధికారి వి ప్రసన్న కుమారి, యాపర్ల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శంకర్ గౌడ్, డిసిఇబి అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన ద్యారపోగు వెంకటేష్



**టీ మీడియా, మార్చి 6, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణం ఎస్సీ వాడ 21వ వార్డుకు చెందిన గంధం బాలమ్మకి ఇటీవల కంటి ఆపరేషన్ చేసుకోవడం జరిగింది. విషయం తెలుసుకున్న 21వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ వార్డుకు చెందిన వనపర్తి జిల్లా ఎస్సీ విజిలెన్స్ మెంబర్ గంధం నాగరాజు, గంధం రవిశ్రీ, మహేష్, చింటూ, కిట్టు, బంకలి శంకరమ్మ , భాగ్యమ్మ అందరూ కలిసి గంధం బాలమ్మ ఇంటి దగ్గరికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది.



## హైదరాబాద్ అడ్డాగా అమెరికన్లకు టోపీ

**ఎక్సిటో సొల్యూషన్స్ పేరిట కాల్‌సెంటర్**

**టి మీడియా, మార్చి 6, హైదరాబాద్ బ్యూరో:**
నకిలీ కాల్‌సెంటర్ ఏర్పాటు చేసి విదేశీయులను మోసగిస్తున్న ముఠాను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ పోలీసులు అరెస్టు చేశారు. గుజరాత్‌కు చెందిన మనస్విని సహా 66 మందిని అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసు అధికారులు వెల్లడించారు. వారి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ హైటెక్ సిటీలో 'ఎక్సిటో సొల్యూషన్స్' పేరిట మనస్విని కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేసింది. కైవాన్‌పటేల్, ప్రతీక్, రాహుల్‌తో కలిసి కాల్‌సెంటర్ నిర్వహిస్తోంది. నాగాలాండ్‌కు చెందిన వ్యక్తులను టెలీకాలర్లుగా నియమించుకున్నారు. అమెరికన్లే ప్రధాన లక్ష్యంగా సైబర్ మోసాలు పాల్పడుతున్నారు. నిందితుల నుంచి 63 ల్యాప్‌టాప్‌లు, 52 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. హ్యాక్ అయిన బ్యాంకు ఖాతాలు సరిచేస్తామంటూ నిందితులు మోసగిస్తారు. బ్యాంకు ఖాతా, డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలు సేకరించి నిందితులు నగదు కాజేస్తున్నారు. కాల్ చేసి వారితోనే సమాచారం చెప్పించి : ముఠా ముందుగా సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా వారి సమాచారాన్ని సేకరిస్తారు. అనంతరం మీ బ్యాంకు ఖాతాలు హ్యాక్ అయ్యాయని తప్పుడు సమాచారంతో కూడిన మెయిల్స్‌ను పంపిస్తారు. వాటిని సరి చేసుకునేందుకు తమను సంప్రదించాలంటూ నకిలీ కస్టమర్ కేర్ సపోర్ట్ నంబర్లను ఇస్తారు. అలాంటి మెయిల్స్‌కు స్పందించి తమను సంప్రదించే అమెరికా పౌరులను వంచించే పని మొదలవుతుంది. అనంతరం వారి నుంచి వ్యక్తిగత సమాచారంతో పాటు క్రెడిట్, డెబిట్ కార్డుల నంబర్లు, సీవీవీలు, ఓటీపీలు వంటి కీలక సమాచారాన్ని సేకరిస్తారు. అలా వారి బ్యాంకు ఖాతాల్లోని నగదును కొల్లగొడతారు. అలా రూ.కోట్లలోనే కాజేసి ఉంటారని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ముఠా కార్యకలాపాలు సాగించిన కంప్యూటర్లను, హార్డ్‌డిస్క్‌లను విశ్లేషించే పనిలో నిమగ్నమయ్యారు.

# మిర్చి పంటకు చట్టబద్ధత కల్పించాలి

- క్వింటాకి 25000 ఇవ్వాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్



**టీ మీడియా, మార్చి 6,ములుగుబ్యూరో:**
ములుగు జిల్లా కేంద్ర ప్రభుత్వం మిర్చి పంటకు చట్టబద్ధత కల్పించి క్వింటా మిర్చి పంటను 25 వేల రూపాయలకు కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు గురువారం చిట్టెం ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన మిర్చి రైతుల జిల్లా స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు .తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రాంతం మిర్చి పంటకు ప్రసిద్ధి గావించిందన్నారు మిర్చి పంట సాగు చేస్తున్న రైతులకు గత రెండు సంవత్సరాలుగా తీవ్రమైన నష్టాలు చవిచూడాల్సి వస్తుందన్నారు గత సంవత్సరం నుండి మిర్చి పంటకు ధర ఎందుకు పడిపోతుంది, పరిష్కారం ఎవరు చూపాలి అని ప్రశ్నించారు .ఆహార పంటలలో మిర్చి పంటను కేంద్ర ప్రభుత్వం చేర్చలేదని వెంటనే ఆహార పంటల జాబితాలోకి చేర్చాలని డిమాండ్ చేశారు ప్రపంచంలో పది దేశాల్లో మాత్రమే మిర్చి పంటను సాగు చేస్తున్నారని అటువంటి పంటకు ధర కల్పించడంలో బిజెపి ప్రభుత్వం వైఫల్యం చెందింది అని ఆరోపించారు మిర్చి రైతులు చాలా ధైర్యంతో ఒకవైపు రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న ప్రభుత్వాలు

మరోవైపు నల్లి, తెగుళ్లు, వాతావరణంలో వస్తున్న మార్పులతో యుద్ధాలు చేస్తూ స్థిరంగా లేని మార్కెట్లో మిర్చి సాగు చేయటం ఆశ మాసి పని కాదని అన్నారు రాష్ట్రంలో సాగుకు లక్ష నుండి వరకు మూడు లక్షల వరకు పెట్టుబడులవుతున్నాయని కొద్దిమంది పురుగు మందుల వ్యాపారులు రేట్ల విషయంలో రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్లలో దళారులు బస్తాకు రెండు నుంచి ఆరు రూపాయలు కాజేస్తున్నారని విమర్శించారు ప్రతినిత్యం మన ప్రధానమంత్రి విదేశాలు తిరగడం ఆదాని అంబానీల కోసం ఒప్పందాలు చేసుకోవడం తప్ప ఇతర దేశాలకు మిర్చి పంటను ఎగుమతి చేయించి అంశాన్ని పట్టించుకోవడంలేదని ఎదేవా చేశారు. బిజెపి మోడీ పాలలో 1.74 వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చేశారు ప్రతిరోజు మన దేశంలో 34 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం తీవ్రమైన ఆందోళనకు గురి కావలసిన అంశమని అన్నారు మిర్చి పంట సాగు ద్వారా ఉపాధి లభిస్తుందని విదేశీయ మారక ద్రవ్యం పెరుగుతుందని గుర్తు చేశారు. పొగాకు పసుపు బోర్డులు వలె రాష్ట్రంలో మిర్చి బోర్డును కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో కంపెనీ వ్యవసాయం, కాంట్రాక్టు వ్యవసాయాలు ఐక్యతతో సంఘటితంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు రైతు సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న పత్తి వేరుశెనగ రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి కేరళ ప్రభుత్వం తరహాలో ప్రైవేట్ అప్పులను కూడా డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా నాయకులు ఎండి గఫూర్ ఆగి రెడ్డి , పార్టీ మండల కార్యదర్శి జ్ఞానం వాసు, సిఐటి జిల్లా అధ్యక్షులు ఎం దావూద్, కట్ల చారి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల సంబరాలు



**టీ మీడియా మార్చి 6 ఆత్మకూర్ :**
వనపర్తి జిల్లా మరిచింత మండల కేంద్రంలో తెలంగాణా లో జరిగిన ఎలక్షన్స్ లలో బీజేపీ పార్టీ విజయం సాధించిన సందర్భంగా అమరచింత లో బిజెపి శ్రేణులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచు కోవడం జరిగింది. బిజెపి నాయకుడు క్యామ భాస్కర్ మాట్లాడుతూ రాబోయే కాలంలో తెలంగాణలో బిజెపి అత్యధిక సీట్లు గెలుచుకొని అధికారంలోకి రానున్నదని ఆయన అన్నారు.

# క్రికెటర్ షమీపై ముస్లిం సంస్థల ఆగ్రహం

- మ్యాచ్ ఆడుతూ నీళ్లు తాగడంపై అభ్యంతరం



**టి మీడియా, మార్చి 6,ఢిల్లీ:**
ఆస్ట్రేలియాతో ఛాపియన్స్ ట్రోఫి సెమీఫైనల్ మ్యాచ్ విరామంలో టీమిండియా క్రికెటర్ మహ్మద్ షమీ నీళ్లు , ఎనర్జీ డ్రింక్‌ను తాగడంపై అతివాద ముస్లిం సంస్థలు మండిపడుతున్నాయి. రంజాన్ మాసంలో రోజా పాటించకుండా షమీ పెద్ద పాపం చేశాడని జమాత్ సంస్థ చీఫ్ మౌలానా షాబుద్దీన్ రిజ్వీ ఆగ్రహం వ్యక్తం చేశాడు. రంజాన్ సందర్భంగా ప్రతి ముస్లిం యువకుడు, యువతి ఉపవాసం చేయాలని షరియత్‌లో ఉందని, ఎంతో ఆరోగ్యంగా ఉన్న షమీ మ్యాచ్ ఆడుతూ నీళ్లను, ఎనర్జీ డ్రింక్‌ను తాగి పెద్ద పాపం చేశాడని రిజ్వీ ఆరోపించారు. ఈ పాపానికి షమీని అల్లా కఠినంగా శిక్షిస్తాడని హెచ్చరించారు.రంజాన్ మాసంలో ప్రతీ ముస్లిం చేయాల్సిన తప్పనిసరి విధుల్లో ఒకటి 'రోజా' ను పాటించడం. ఆరోగ్యవంతమైన పురుషుడు లేదా స్త్రీ 'రోజా'ను పాటించకపోతే పెద్ద నేరస్థులుగా అవుతారని రిజ్వీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహ్మద్ షమీ మ్యాచ్ సమయంలో నీరు లేదా మరేదైనా పానీయాన్ని సేవించారు. ప్రజలు వారివైపు చూస్తూనే ఉన్నారు. మ్యాచ్ ఆడుతున్నాడంటే ఆరోగ్యంగా ఉన్నాడని అర్థం. ఇలాంటి పరిస్థితుల్లో 'రోజా'ని పాటించకుండా నీళ్లు తాగేశాడు. ఇది ప్రజలకు తప్పుడు సందేశాన్ని పంపుతుందని చెప్పారు. 'రోజా'ను పట్టించుకోకపోవడం వల్లే నేరం చేశారన్నారు రిజ్వీ. వారు ఇలా చేయకూడదు. షరియత్ దృష్టిలో అతడు నేరస్థుడు. అతను దేవునికి సమాధానం చెప్పాలని అన్నారు.ఆస్ట్రేలియాతో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో షమీ 10 ఓవర్లు వేసి 48 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. కపూర్ కొన్నోలీ, కెప్టెన్ స్టీవ్ స్మిత్ నాథన్ ఎల్లిస్‌ల కీలక వికెట్లు పడగొట్టాడు.2023 వన్డే ప్రపంచకప్‌లో మహ్మద్ షమీ గాయపడ్డారు. ఆ తర్వాత అతనికి శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు, ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అతను పునరాగమనం చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ దుబాయ్‌లో భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరగబోతోంది.

# ఇంటర్ ఇంగ్లిష్ పేపర్‌లో తప్పులు

- మార్కులు కలపాల్సిందేనంటూ డిమాండ్



**టి మీడియా, మార్చి 6, అమరావతి :**
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఏపీలో మార్చి 1 నుంచే పరీక్షలు ప్రారంభమవగా.. తెలంగాణలో మాత్రం మార్చి 5 నుంచి ప్రారంభమయ్యాయి. అయితే ఏపీలో మార్చి 5వ తేదీన జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లిష్ 2 పరీక్ష ప్రశ్నాపత్రంలో ప్రింటింగ్ మిస్టేక్స్ వల్ల అక్షరాలు కనిపించక రాష్ట్రవ్యాప్తంగా పలు కేంద్రాల్లోని విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. ఐదు మార్కులకు సంబంధించిన 8, 13 ప్రశ్నలు క్వశ్చన్ పేపర్లలో సరిగ్గా ముద్రణ జరగలేదు. ఈ విషయాన్ని విద్యార్థులు ఇన్విజిలేటర్ల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఇంటర్ బోర్డు అధికారుల సూచన మేరకు ప్రింటింగ్ సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాల నుంచి ఆ రెండు ప్రశ్నలను వేరుగా జిరాక్స్ తీసి ఒకరి తర్వాత మరొకరు మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. మరికొన్ని చోట్ల ఆ ప్రశ్నలను బ్లాక్ బోర్డులపై రాయగా.. ఇంకొన్ని చోట్ల వైట్ పేపర్లపై వాటిని రాసి విద్యార్థులకు పంపిణీ చేశారు.కాగా ఏపీలో జరుగుతున్న ఇంటర్ పరీక్షల్లో వరుసగా తప్పులు దొర్లడం విద్యార్థులతోపాటు తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. మార్చి 1వ తేదీన జరిగిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ తెలుగు ప్రశ్నపత్రంలోనూ తప్పులు దొర్లాయి. ఇక మార్చి 5వ తేదీన సెకండ్ ఇయర్ ఇంగ్లిష్ పేపర్‌లో మారోమారు ప్రశ్నపత్రంలో ప్రింటింగ్ సరిగ్గాలేనందున రెండు ప్రశ్నలకు తప్పులు కనిపించాయి. డయాగ్రాం ఆధారంగా ఇచ్చిన రెండు ఐదు మార్కుల ప్రశ్నలకు డయాగ్రాంలు సరిగా ప్రింట్ కాలేదు. డయాగ్రాంలలో ఇచ్చిన అంకెలు, పదాలు మసకగా కనిపించాయి. దీంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. పరీక్ష మొదలైన 25 నిమిషాలకే ఈ సమస్య వెలుగులోకి రావడంతో ఇంటర్ బోర్డు అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు ఆయా ప్రశ్నల్లో కనిపించని అంకెలు, పదాలను ఇన్విజిలేటర్ల ద్వారా తెలియజేశారు. మరోవైపు అధికారుల నిర్లక్ష్యమే ఈ తప్పిదాలకు కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇంగ్లీషు పేపర్‌లో వచ్చిన తప్పులపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తప్పు వచ్చిన రెండు ప్రశ్నలకు అదనపు మార్కులు ఇవ్వాలని పేరెంట్స్ అసోసియేషన్ (%ూూూ%) డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇటువంటి తప్పులు జరగకుండా నివారించాలని, విద్యార్థులకు ఒత్తిడి లేని పరీక్షా వాతావరణాన్ని కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్‌ను కోరుతున్నట్లు లేఖను సమర్పించారు.అయితే పరీక్షలో విద్యార్థులు 25 నిమిషాలు కోల్పోయారనే వాదనను ఇంటర్ బోర్డు అధికారులు ఖండించారు. ఆ పరీక్ష రోజు ఉదయం 9 గంటల వరకు తనతో సహా ఎవరికీ ప్రశ్నాపత్రం అందుబాటులో లేదని ఇంటర్మీడియట్ పరీక్షల కంట్రోలర్ వివి సుబ్బారావు స్పష్టం చేశారు. పంపిణీ చేసిన వెంటనే నలుగురు సభ్యుల నిపుణుల బృందం ప్రశ్నాపత్రాన్ని సమీక్షించి, లోపాలు, దిద్దుబాటు సూచనలు అన్ని కేంద్రాలకు పంపించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మవచ్చని విజ్ఞప్తి చేశారు.



## దగ్ధమైన గడ్డివాములను పరిశీలించిన బిఆర్ఎస్ బృందం

**టీ మీడియా, మార్చి 6, వనపర్తి బ్యూరో :**
మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు 5వ వార్డ్(వస్యతాండ)నందు బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త జరపుల.తిరుపతి నాయక్ సంబంధించిన రెండు గడ్డి వాములు కందిపొట్టు వాము అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయినాయి. ఇట్టి గడ్డి వాములను బి.ఆర్.ఎస్ పార్టీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద గిరిజన రైతు అయిన తిరుపతి నాయక్ దాదాపు 80000వేల రూపాయల నష్టం జరిగిందని ఇది దురదృష్టకరం అని అన్నారు. ప్రభుత్వం విచారణ చేసి బాధితున్నీ ఆదుకోవాలని కోరారు.తక్షణ సహాయంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్స్ వసంత శ్రీనివాసులు,శాంతి రమేష్ నాయక్ బాదితునికి 5000/- వేల రూపాయలు అందించారు. పరిశీలించిన వారిలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్,ప్రేమ్ నాథ్ రెడ్డి,ఎస్.టి.సెల్ వైస్ ప్రసిడెంట్ రాజు నాయక్,గోపాల్ నాయక్, పూల్య నాయక్,మన్నే నాయక్, ఖండే నాయక్, తారకమ్మ, శివ లక్ష్మణ్ తదితరులున్నారు.

# ఆర్జీవీకి ఏపీ హైకోర్టులో భారీ ఊరట..



**టీ మీడియా, మార్చి 6, విజయవాడ:**
వరుస కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న వివాదాస్పద డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మకు..కాస్త ఊరట లభించింది. సీఐడీ పోలీసులు నమోదు చేసిన ఓ కేసుపై ఏపీ హైకోర్టు స్టే విధించింది. ఆయన దర్శకత్వంలో వచ్చిన కమ్మ రాజ్యంలో కడప రెడ్లు సినిమాకు సంబంధించి నమోదైన కేసులో విచారణపై హైకోర్ట్ స్టే విధించింది. 2019లో విడుదలైన సినిమాపై ఇప్పుడు ఫిర్యాదు చేయడమేంటని కోర్టు ప్రశ్నించింది. గుంటూరు సీఐడీ పోలీసుల నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు రామ్‌గోపాల్ వర్మ. విద్వేషాలు రెచ్చగొట్టేలా సినిమా తీశారంటూ వర్మపై గతంలో ఫిర్యాదులు అందాయి.ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు కొంతమంది వ్యక్తులను ఉద్దేశించి తీయడంతో పాటు విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. ఆర్జీవీపై మంగళగిరి సమీపంలోని ఆత్మకూరుకు చెందిన బండారు వంశీకృష్ణ సీఐడీ పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన సీఐడీ పోలీసులు ఆర్జీవీకి నోటీసులు ఇవ్వడంతో పాటు విచారణకు హాజరుకావాలని కోరారు. అయితే సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ ఆర్జీవీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.అయితే ఈ పిటిషన్‌కి సంబంధించి ఆర్జీవీ తరపు న్యాయవాదులు నేడు తమ వాదన వినిపించారు. 2019లో విడుదలైన సినిమాపై ఇన్నాళ్లకు ఫిర్యాదు చేయడం సమంజసం కాదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, ఐదేళ్ల తర్వాత ఇప్పుడు ఫిర్యాదు చేయడం ఏంటి? అని ప్రశ్నించింది. అలాగే ఈ కేసుపై విచారణకు స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆర్జీవీపై సీఐడీ తదుపరి చర్యలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.



## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా మార్చి 15ముత్తారం :**
పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ లో జరిగిన పాండవుల స్వామి భాగ్యలక్ష్మి గారు కూతురు అంజలి వెంకటేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి న ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్ల బాలాజీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల రవీందర్ తుమ్మల సదయ్య మండల రాజేందర్ నాయకులు సాదా స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీలో ఎనిమిది మంది

- ఎస్ఎల్‌బీసీకి చేరుకున్న క్యాడవర్ డాగ్స్
- గుర్తించేందుకు వచ్చిన కేరళ జాగిలాలు




**టి మీడియా, మార్చి 6,నారాయణపేట :**
ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గంలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు 13వ రోజు సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎన్ని రకాల ఆధునిక సాంకేతికతను వినియోగించినా శిథిలాల్లో చిక్కుకున్న 8 మంది జాడ చిక్కకపోవడంతో అధికారులు మరో ప్రయత్నం చేస్తున్నారు. కేరళ నుంచి ప్రత్యేకంగా క్యాడవర్ డాగ్స్‌ను టన్నల్ వద్దకు రప్పించారు. 8 మందిని గుర్తించేందుకు క్యాడవర్ డాగ్స్‌ను తెప్పించినట్లు అధికారులు తెలిపారు.తొలిసారిగా వాటర్ జెట్‌లను వాడుతున్న అధికారులు : ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సమస్యాత్మకంగా మారిన మట్టి, బురదని తొలగించేందుకు అధికారులు తొలిసారి వాటర్ జెట్‌లను ఉపయోగిస్తున్నారు. సొరంగంలో చిక్కుకుపోయిన వారిని కనుగొనేందుకు అధికారులు 13 రోజులుగా చేస్తున్న కృషి ఫలించడం లేదు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, ర్యాట్ హోల్ మైన్స్, హైడ్రా తదితర ఏజెన్సీల నిపుణులు బురద తొలగింపు పనుల్లో నిమగ్నం అయ్యారు. ఫలితం తేలకపోవడంతో తొలిసారిగా వాటర్ జెట్‌లను వాడుతున్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)పైన, చుట్టుపక్కల పేరుకుపోయిన బురదపై వీటితో నీటిని పంప్ చేస్తున్నారు.ప్రమాదకరంగా ఉన్న షీర్‌జోన్ ప్రాంతాన్ని సందర్శించిన రోబోటిక్స్ సంస్థ ప్రతినిధులు : మరోవైపు సొరంగంలో ప్రమాదకరంగా ఉన్న షీర్‌జోన్ ప్రాంతంలో రోబోలను వినియోగించే అవకాశాన్ని పరిశీలించేందుకు హైదరాబాద్‌కు చెందిన ఎన్వీ రోబోటిక్స్ ప్రతినిధుల బృందం టన్నెల్‌ను సందర్శించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టన్నెల్‌ను సందర్శించిన టైంలో అవసరం అయిన రోబోలను ఉపయోగిస్తామని ప్రకటించారు. ఈ మేరకు రోబోటిక్స్ సంస్థ ప్రతినిధులు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు.

# ఉదయనిధి స్టాలిన్‌పై కొత్త కేసులు నమోదు చేయవద్దు



**టి మీడియా, మార్చి 6, న్యూఢిల్లీ :**
సనాతన ధర్మంపై తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలపై కొత్త కేసులు నమోదు చేయవద్దని గురువారం సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కోర్టు అనుమతి లేకుండా తదుపరి కేసులు నమోదు చేయకూడదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. అలాగే ఉదయనిధి స్టాలిన్‌కు అరెస్ట్ నుండి మధ్యంతర రక్షణను పొడిగించినట్లు ధర్మాసనం పేర్కొంది. సీనియర్ న్యాయవాదులు ఎ.ఎం.సింఘ్వి, పి.విల్సన్‌లు ఉదయనిధి స్టాలిన్ తరపున వాదనలు వినిపించారు. బీహార్‌లో ఆయనపై కొత్త ఎఫ్ఐఆర్ దాఖలు చేసినట్లు కోర్టుకు తెలిపిన అనంతరం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఉప ముఖ్యమంత్రి హోదా కలిగిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏమిటని మహారాష్ట్ర తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ కేసు హోదాపై తాము ఎలాంటి వ్యాఖ్యలు చేయమని ధర్మాసనం పేర్కొంది.




# డబుల్ బెడ్రూం ఇళ్ల పేరిట మోసం

- నలుగురు నిందితుల అరెస్ట్

**టి మీడియా, మార్చి 6, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్ పాతబస్తీలో అమాయకుల వద్ద ప్రభుత్వ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పిస్తామని మోసం చేసిన నలుగురు నిందితులను దక్షిణ మండలం టాస్క్‌ఫోర్స్, ఛత్రినాక పోలీసులు అరెస్ట్ చేశారు. అమాయక ప్రజల నుంచి డబ్బులు తీసుకుని నకిలీ డబుల్ బెడ్రూం కేటాయింపు లేఖలు జారీ చేయడంతో మోసపోయామని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో చేయడంతో విషయం వెలులోగికి వచ్చింది. రంగంలోని దిగిన పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. పలు సెక్షల కింది కేసు నమోదు చేసిన పోలీసుల నిందితులను విచారిస్తున్నారు.ప్రభుత్వ పథకాల్లో ఎటువంటి మధ్యవర్తిత్వాన్ని నమ్మవద్దు : టాస్క్‌ఫోర్స్ అదనపు సీపీ అండె శ్రీనివాసరావు ఈ కేసు వివరాలు మీడియాకు తెలిపారు. జ్యోతి, సునీల్ సింగ్, రమేష్, నితిన్ కుమార్ వీరందరూ కలిసి సామాజిక కార్యకర్తల్లా చలామణి అవుతూ సాధారణ ప్రజలకు సహాయం చేసి వారితో అనుబంధాన్ని పెంచుకున్నారని అన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని నగరంలో పలు ప్రాంతాల్లో డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పిస్తామంటూ అమాయకులను మోసం చేశారని, వారి నుంచి లక్షలు దండుకున్నారని వెల్లడించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

వారి వద్ద నుంచి లక్ష రూపాయల నగదు, నాలుగు చరవాణులు, నకిలీ పత్రాలు, రబ్బరు స్టాంపులతో పాటు ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాల్లో ఎటువంటి మధ్యవర్తిత్వాన్ని నమ్మవద్దని పోలీసులు సూచిస్తున్నారు.గత రెండు సంవత్సరాలుగా డబుల్ బెడ్? రూం అలాట్ చేయిస్తామని చెప్పి అమాయకుల దగ్గర డబ్బులు వసూలు చేశారు. దీనిపై ఒక కేసు ఫైల్ అయింది. దీంతో నలుగురిని అరెస్ట్ చేశాం. వారి నుంచి పలు ప్రభుత్వ శాఖల నకిలీ రబ్బర్ స్టాంపులు, లక్ష నగదు, కెనాన్? కలర్ ప్రింటర్, 4 సెల్ ఫోన్లు, డెల్ ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నాం. ప్రభుత్వ పథకాల్లో ఎటువంటి మధ్యవర్తిత్వాన్ని నమ్మవద్దు."- అండె శ్రీనివాసరావు, టాస్క్‌ఫోర్స్ అదనపు సీపీ

# కేసీఆర్ ఎదురుచూపులు

**నియోజకవర్గ ఇంచార్జ్‌లపై రాని స్పష్టత**



**టి మీడియా, మార్చి 6, హైదరాబాద్ బ్యూరో :**
ఏ పార్టీలో నుంచైనా ఒక నాయకుడు బయటకు వెళితే ఆ స్థానాన్ని భర్తీ చేయడానికి ఆ పార్టీ పెద్దలు తీవ్రంగా ప్రయత్నిస్తారు. ఛాలెంజ్‌గా తీసుకొని ఆ నియోజకవర్గంలో మరింత బలపడేందుకు జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ ఎందుకో ప్రతిపక్ష పార్టీ భారత రాష్ట్ర సమితిలో సీన్ రివర్స్‌లో కనిపిస్తోంది. ఎన్నికల తర్వాత ఆ పార్టీ నుంచి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండవా కప్పుకున్నారు. వారిని డిస్ క్వాలిఫై చేయాలని సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడుతోంది బీఆర్ఎస్. కానీ ఆ నియోజకవర్గాల్లో ఇన్చార్జిలను మాత్రం ఇప్పటివరకు నియమించలేదు. పార్టీ మారని ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో చాలామంది అడుగుతున్నా అధినేత నుంచి ఆన్సర్ లేదు. కొంతమంది పార్టీ కోసం ఆ నియోజకవర్గాల్లో దూకుడుగా పనిచేస్తున్నా.. మళ్లీ అదే ఎమ్మెల్యే తిరిగి పార్టీలకు వస్తే మా పరిస్థితి ఏంటి అని దిగులుతో ఉన్నారు. ఇప్పటివరకు మొత్తం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లా వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీ.
అయితే ఈ నియోజకవర్గాల్లో స్టేషన్ ఘనపురంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య చాలా చురుగ్గా పని చేస్తున్నారు. స్టేషన్ ఘనపురంలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని రాజయ్య గెలుస్తారని కేసీఆర్ సమావేశంలో కూడా చెప్పారు. కానీ నియోజకవర్గంలో అధికారికంగా ప్రకటించలేదు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డి నియోజకవర్గం మొత్తం గ్రిప్‌లోకి తీసుకున్నాడు. దూకుడుగా పార్టీని ముందుకు తీసుకెళుతున్న ఆయనే ఇన్చార్జ్ అని ప్రకటన మాత్రం లేదు. జగిత్యాలలో ఎమ్మెల్సీ కవిత తరచుగా పర్యటనలు చేస్తున్నారు. ఎమ్మెల్యే మారినా పార్టీ డ్యామేజ్ కాకుండా చూసుకుంటున్నారు. కానీ ప్రస్తుతానికి అక్కడ ఇన్చార్జ్ లేరు.నగరంలో ఉన్న పటాన్‌చెరు, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లో ఇన్చార్జ్‌గా బాధ్యతలు ఇవ్వండని కార్పొరేటర్లు, ఇంకొంతమంది నేతలు అడుగుతున్నా పార్టీ అధినేత మాత్రం స్పందించడం లేదు. ఇక మిగతా నియోజకవర్గాల్లోనూ కూడా పరిస్థితి అలాగే ఉంది. ఇందుకు కారణం పార్టీ మారిన ఎమ్మెల్యేలు తిరిగి వస్తారని పార్టీ పెద్దలు భావిస్తున్నారా? అందుకోసమే పదే పదే కాంగ్రెస్‌కు వెళ్లిన తమ ఎమ్మెల్యేలు సంతోషంగా లేరు. బీఆర్ఎస్ డోర్లు ఓపెన్ చేస్తే అందరూ మళ్లీ పార్టీలో చేరతారంటూ ప్రకటనలు చేస్తున్నారు. కొంతమంది పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని అక్కడక్కడ పార్టీ నేతలు స్టేట్మెంట్లు కూడా ఇస్తున్నారు. ఇన్చార్జ్‌లను నియమిస్తే ఇప్పుడున్న ఎమ్మెల్యేలు తిరిగి రావడానికి ఇబ్బందిగా మారుతుందని, పార్టీలోనే ఇంటర్నల్ ఫైట్ మొదలై అసలుకే మోసం వస్తుందని అందుకోసమే ఇన్చార్జ్‌లను నియమించడం లేదని పార్టీలో చర్చ జరుగుతుంది.

# బిలియనీర్లలో భారత్‌కు మూడో స్థానం

- సెంచరీ కొట్టిన హైదరాబాద్..



**టి మీడియా, మార్చి 6,ఢిల్లీ:**
అత్యంత ధనవంతులు.. కుబేరులు ఎక్కువగా పశ్చిమ దేశాల్లోనే ఉంటారని అందరూ అనుకుంటారు.. కానీ, ఇది అవాస్తవం..ఇప్పుడు మన భారత దేశంలోనూ మిలియనీర్ల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. గత ఏడాదితో పోలిస్తే దేశంలో మిలియనీర్ల సంఖ్య 6 శాతం మేర పెరిగినట్టు గ్లోబల్ ప్రాపర్టీ కన్సల్టెంట్ సంస్థ నైట్ ఫ్రాంక్ ఓ నివేదికలో వెల్లడించింది. బుధవారం విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం..2024లో భారతదేశ బిలియనీర్ జనాభా భారీగా పెరిగిందని ప్రకటించింది. కన్సల్టెంట్ తన 'ది వెల్త్ రిపోర్ట్ 2025'లో ఈ డేటాను వెల్లడించింది. భారతదేశం ఇప్పుడు 191 మంది బిలియనీర్లకు నిలయంగా ఉంది. వీరిలో 26 మంది గత సంవత్సరంలోనే ఈ జాబితాలో చేరారు. భారత దేశంలో ఇప్పుడు మొత్తం మిలియనీర్ల సంఖ్య 85,698కు చేరుకొన్నట్టుగా నైట్ ఫ్రాంక్ వివరించింది.సంపన్నులు ఎక్కువగా ఉన్న దేశాల జాబితాలో టాప్-3లో మన దేశం కూడా ఉన్నట్టు 'నైట్ ఫ్రాంక్' నివేదిక వెల్లడించింది. కనీసం రూ. 8,500 కోట్ల కంటే ఎక్కువ సంపద కలిగినవారిని బిలియనీర్లుగా పిలుస్తారు. కాగా ప్రపంచంలోని మొత్తం కుబేరుల సంపద విలువ ఏకంగా రూ.1,275 లక్షల కోట్లకు చేరింది. ప్రపంచంలోని మొత్తం కుబేరుల సంపద విలువ ఏకంగా రూ.1,275 లక్షల కోట్లకు చేరిందని నివేదిక స్పష్టం చేసింది.దేశంలో 396 మంది కుబేరులతో ముంబై అగ్రస్థానంలో ఉండగా, 217 మందితో ఢిల్లీ రెండో స్థానంలో నిలిచింది. ఇక, 104 మంది సంపన్నులతో హైదరాబాద్ ముచ్చటగా మూడో స్థానాన్ని దక్కించుకొన్నట్టు హురున్ ఇండియా రిచ్‌లిస్ట్-2024 నివేదికలో వెల్లడించింది. మొత్తంగా తెలంగాణలో 109 మంది, ఏపీలో 9 మంది సంపన్నులు ఉన్నట్టు నివేదిక వివరించింది. అలాగే, మన దేశంలో అత్యంత ధనిక కుటుంబాల జాబితాలో అంబానీ కుటుంబం 10.09 లక్షల కోట్లుతో మొదటి స్థానంలో ఉండగా, మిస్త్రీ కుటుంబం 3.25 లక్షల కోట్లుగా ఉంది. జిందాల్ కుటుంబం 2.43 లక్షల కోట్లు, బిర్లా కుటుంబం 1.99 లక్షల కోట్ల సంపదతో దేశంలోనే అత్యంత ధనవంతులుగా గుర్తింపు పొందారు.

# శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్

ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 04 గంటల వరకు 35 వేల వడలను భక్తులకు వడ్డించనున్నారు. భక్తులకు పంపిణీ చేసే వడ తయారీలో శెనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు, కొత్తిమీర, పొదీన, సోంపును ఉపయోగించనున్నారు. అన్న ప్రసాద కేంద్రంలో ఇకపై ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 04 గంటల వరకు 35 వేల వడలను భక్తులకు వడ్డించనున్నారు.అన్నప్రసాదం మెనూలో వడలను చేర్చాలని టీటీడీ పాలకమండలి కొత్తగా నియామకమైన సమయంలో నిర్ణయించింది. ఈ నిర్ణయం మేరకు అన్నప్రసాదం మెనూలోకి వడలు చేరాయి.. ఈ రోజు ఉల్లి, వెల్లుల్లి లేకుండా తయారు చేసిన మసాలా వడలు అన్న ప్రసాదంలో కొత్త ఐటెం గా వచ్చి చేరాయి.
అన్నప్రసాదం మెనూలో వడలను చేర్చాలని టీటీడీ పాలకమండలి కొత్తగా నియామకమైన సమయంలో నిర్ణయించింది. ఈ నిర్ణయం మేరకు అన్నప్రసాదం మెనూలోకి వడలు చేరాయి.. ఉల్లి, వెల్లుల్లి లేకుండా తయారు చేసిన మసాలా వడలు అన్న ప్రసాదంలో కొత్త ఐటెం గా వచ్చి చేరాయి.అన్న ప్రసాదంలో వడలు చేర్చాలి అన్న నిర్ణయం తీసుకున్న తర్వాత ముందు ట్రయిల్ రన్ నిర్వహించారు. జనవరిలో సుమారుగా ఐదు వేల మంది భక్తులకు వడలు వడ్డించి ప్రయోగాత్మకంగా పరిశీలించారు. అన్న ప్రసాదంలో వడలు చేర్చాలి అన్న నిర్ణయం తీసుకున్న తర్వాత ముందు ట్రయిల్ రన్ నిర్వహించారు. జనవరిలో సుమారుగా ఐదు వేల మంది భక్తులకు వడలు వడ్డించి ప్రయోగాత్మకంగా పరిశీలించారు.సుమారు 50 వేల మంది భక్తులకు ఉల్లిపాయలు, వెల్లులి లేకుండా తయారు చేసిన మసాలా వడలు వడ్డించి భక్తుల అభిప్రాయాన్ని టీటీడీ సిబ్బంది తెలుసుకున్నారు. భక్తులు వడల రుచి విషయంలో సంతృప్తి వ్యక్తం చేయటంతో.. ఈ రోజు నుంచి భక్తులకు పూర్తిస్థాయిలో అన్నప్రసాదంలో అందిస్తున్నారు. సుమారు 50 వేల మంది భక్తులకు ఉల్లిపాయలు, వెల్లులి లేకుండా తయారు చేసిన మసాలా వడలు వడ్డించి భక్తుల అభిప్రాయాన్ని టీటీడీ సిబ్బంది తెలుసుకున్నారు. భక్తులు వడల రుచి విషయంలో సంతృప్తి వ్యక్తం చేయటంతో.. ఈ రోజు నుంచి భక్తులకు పూర్తిస్థాయిలో అన్నప్రసాదంలో అందిస్తున్నారు.